
# కాదెవరూ కవిత కనర్హం



రా రవి బడికి టైమవుతోం...

---

'ఠమ్మంటుంటే వినిపించదూ- ఏమిటా ...ల్లరి?' కాస్త విసుగు ధ్వనిస్తోంది ఆ గొంతు...

---

'రా నాన్నా! మా బంగారు బాబుకదా!' ... సారి సుజాత కాస్త ప్రేమగా పిలిచింది క...కుని.

'ఏరా! ఏమిటా అల్లరి? ఏమిటా మొ...తనం? చిన్నరబ్బరు ముక్క కోసం అర్థగం...నుండి మారాం చేస్తావా?' తండ్రి కృష్ణా...రావ్ గద్దించాడు. ఏడుపు ఆవుకునే ప్రయ...త్నంలో రవి బుగ్గలు ఉబ్బి ముక్కు ఎర్రగా...రింది. తనకెంతో ఇష్టమైన సెంట్‌రబ్బర్, ...అందమైన 'అప్పు' బొమ్మది కనపడకపో...వడంతో తల్లి బుజ్జగింపులు, తండ్రి గద్దింపు...లు ఏవీ లెక్కలోకి రాలేదు.

రబ్బరు కొనుక్కోమని తండ్రి ఇచ్చిన రెండు రూపాయలు తీసుకుని భుజాల సంచి తగిలించుకున్నాడు రవి. కొత్తరబ్బరు వస్తుందన్న ఆనందం కన్న పోగొట్టుకున్న రబ్బరు దొరక లేదే అన్న దిగులే ఎక్కువగా ఉంది రవికి.

అసలే పెద్దనగరం. పైగా నాలుగు రోడ్ల కూడలి దాటాలంటే చిన్న పిల్లలకు సాధ్యమా అనుకుని రోజూ రవితో బడికి వెళ్లి వస్తుంది సుజాత. రోజుకు నాలుగు సార్లు లెఫ్ట్‌రైట్ తప్ప టం లేదు సుజాతకు. రవి తండ్రి భోంచేసి బస్సుల వేటకై తొందరగానే ఇంట్లోంచి బయట పడ్డాడు.

కొడుకును మరి ఎవరి పిల్లలతోనే పంపించి సమాధాన పెట్టుకోలేని మనసు సుజాతది. ఇంటికి తాళం వేసి రవి ననుసరించింది.

చక్రాల్లాంటి కళ్లతో ముద్దులు మూటగట్టే రవి బడిలో అందరికి ప్రీతిపాత్రుడే. చదివేది రెండవ తరగతయినా వయసుకు మించిన తెలివి తేటలతో టీచర్లందరిని ఆకర్షించాడు.

బడిపిల్లలు రోడ్డుమీద గబగబా నడిచి వెళ్తున్నారు. గంట కొట్టేసేలోగా వెళ్లాలి. వారం దరిలో అదే ఆరాటం. రవికి బడి దగ్గరే కాని నాలుగు రోడ్ల కూడలి దాటి వెళ్లాలి. అదీ సుజాత భయం. అటు గుచ్చి ఇటు గుచ్చి కొడుకు ఉజ్జ్వల భవిష్యత్తు తలచుకుని మురిసిపోతూ రోజూ బడికి క్షేమంగా తీసికెళ్లి వస్తుంటుంది సుజాత. పాలిష్‌తో నిగనిగలాడే బూట్లు, నలగని యూనిఫాం సుజాతకు శుభ్రత పట్ల గల శ్రద్ధను సూచిస్తాయి. ఈగలు వాలిన తినుబండారాలు రవిని తిననివ్వదు. ఐస్‌క్రీం బండికి ఆరు గజాల దూరంలో ఉంచుతుంది రవిని. ఎంత పేచీపెట్టినా సరే అన్నం కాని టిఫనుకాని స్పూను తప్ప చెయ్యివాడరాదు. కొందరు పిల్లలకు ఆయాలు కూడా తినిపిస్తుంటారు. ఆ దృశ్యం చూస్తే సుజాతకు కడుపులో దేవినట్టుంటుంది. కొడుకెప్పుడూ ఆమె కళ్లకు కదిగిన ముత్యంలా ఉండాలి. ఈ ఏడాది పరీక్షలవగానే బస్సు సౌకర్యం ఉన్న బడిలో చేర్పాలని ఆమె ప్రయత్నం. నాలుగు రోడ్లకూడలి

దాకే బాధ ఉండదు పైగా వాడి బాధ తప్పించుకోవచ్చు.

వాడు... అంటే ఇప్పటిలా జీవచ్ఛంలా కాక బాగా బ్రతికున్న రోజుల్లో వాడు... ఎల్లయ్య! కాని వాడికొక పేరుందని మరచి పోయారు జనం. అందరు తనను చూసి పారిపోతున్నా, ఆకలి తాళలేక మీద పడినట్లు నటించి భయపెడితే నాలుగు పైసలు రాల్చరా! అని అడుక్కు తినేవాడు. వాడిప్పుడందరికీ ఎల్లయ్య కాదు. కుష్టువాడు! సుజాతకు వాడిని చూస్తేనే ఒళ్ళంతా కంపరం పుడుతుంది. వాడు చూస్తేనే తన కొడుకు కందిపోతాడేమో అన్నట్టు బాధ పడిపోతుంది.

**సి. ఉమాదేవి**

'చల్లగా ఉండు బాబూ' దీవెన వినబడిన వైపు అప్రయత్నంగా చూసింది సుజాత. వాడి చేతిలోన్న డబ్బాలో రెండు రూపాయలు. రవి చేతిలో రెండు రూపాయలు లేవు మరి. నోటు చూసిన ఆనందమో, సుజాత చూపులోని తీక్షణమో పట్టులేని చేతులు వణికి డబ్బా క్రింద పడేసుకున్నాడు ఎల్లయ్య. చిల్లర చెల్లా చెదరయింది. గబగబా చిల్లర ఏరి డబ్బాలో వేసాడు రవి అంతే! వీపు చెళ్ళుమంది. నాన్న జేబులో నుండి చిల్లర పడితే మంచాల క్రింద, టేబిల్ క్రింద వెతకమనే అమ్మ ఎందుకు కొట్టిందో అర్థం కాలేదా చిన్నబుర్రకు. దారిలో వెళుతున్న పిల్లలు నవ్విన నవ్వు వాడిని మరింత గాయపరిచింది.

'ఛీ వెధవా! నడు ఇంటికి. ఇవాళ బడికి ఆలస్యమైనా ఫరవాలేదు. పదస్నానం చేద్దువుగాని'.

ఒళ్ళు తోమడంతో పాటు కుష్టురోగులను తాకకూడదని, తాకితే అంటురోగాలు అంటుకుంటాయని వివరంగా చెప్తూ రవి ఒళ్ళే కాదు బుర్ర కూడా తోమేసింది సుజాత. ఒక్కసారి స్నానానికి మారాం చేసే రవి, తల్లి అరగదీసిన సబ్బు మరుగును ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు.

ఏమంత ఆలస్యంలో ప్రార్థన అవుతుంటుంది అనుకుని కొడుకును వేరే యూనిఫారం వేస్సి ఇల్లు తాళం పెట్టి కొడుకుతో బడికి బయలుదేరింది సుజాత. తొమ్మిది దాటితే ఎటు చూసినా హడావిడే. అది కాలేజీలకు, ఆఫీసులకు, కంపెనీలకు వెళ్ళే హడావిడే. పైగా క్రమబద్ధం లేని ట్రాఫిక్. రోడ్డు దాటడం అంటే వైతరణిని దాటడమే. రవిని బడికి చేర్చేసరికి ప్రార్థన పూర్తయి పిల్లలంతా లైనుగా క్లాసులకెళుతున్నారు. టిఫను స్కూలుతోనే తినమని, ఎవరైన కొని ఇచ్చినా అదీ ఇదీని తినవద్దని చెప్పేలోగానే రవి లైనులో కలిసిపోయాడు. కాళ్ళీడుస్తూ ఇల్లు చేరుకుంది సుజాత.

పనులు చక్కబెట్టుకుని, రెండు మెతుకులు తినేసరికి ప్రొద్దుటపడ్డ హడావిడికి బడలికగా అనిపించి కునుకు పట్టేసింది సుజాతకు. గడియారం నాలుగు కొట్టేసరికి ఉలిక్కిపడి లేచింది సుజాత. 'అమ్మో'!

అర్థగంట లేటు! మూడున్నరకు బడికి వెళ్తేనే 'లేటుగా వచ్చావు మమ్మీ!' అని చిందులేస్తాడు రవి. చెప్పుల్లో కాళ్ళు దూర్చడం ఆలస్యం ఇల్లు తాళం వేసి పరుగులాటి నడకతో స్కూలుకు బయలుదేరింది సుజాత.

రవి తల్లికోసం చూసి చూసి బిక్కముఖం వేసుకున్నాడు. టీచర్లు పెద్దపిల్లలకప్పజెప్పి జాగ్రత్తగా ఇల్లు చేర్చమన్నారు. వాహనాలు రోడ్డును మింగేస్తున్నాయి. సైకిళ్ళు, స్కూటర్లు, కార్లు, లారీలు ఒక టేమిటి బస్సు మొదలుకుని తోపుడు బండ్ల వరకు పరుగు పందెంతో పాల్గొన్నట్టుంది. కాని ప్రయాణం చేసినట్టులేదు. అందరిదీ హడావిడే! అన్నీ పరుగులే!!

అమ్మా!... తల్లిని చూసిన ఆనందంలో రవి గబుక్కున రోడ్డుకడ్డం పడ్డాడు. సుజాత రోడ్డు దాటి ఇవతలికి చేరేలోగానే!

'కీచ్!' మన్న బ్రేక్‌తో అదిరి పడింది సుజాత. వెన్నెముకలో వణుకు నరనరాన ప్రాకుతోంది.

'అమ్మో! బిడ్డకు ఎంత ప్రమాదం తప్పింది! ఎవరి బిడ్డో? తల్లిదండ్రులు కొంత చూసుకోవద్దూ? ఎవరికి తోచింది వారు అంటున్నారు. జరిగింది అర్థం కావడానికి సుజాతకు కొంత సమయం పట్టింది. రానున్న ప్రమాదాన్ని గ్రహించి ఒక్కసారిగా బ్రేక్ వేసాడు లారీ డ్రైవరు. కాని బ్రేక్ పడేలోగానే బాబు లారీ కడ్డం పడ్డాడు. రోడ్డుదాటుతున్న బాబు రవినే ప్రేమగా చూస్తున్న ఎల్లయ్య ఒక్క ఉదుటులో రవిని ప్రక్కకు లాగేసాడు పట్టులేని చేతులు పటుత్వాన్ని సూచిస్తున్నాయి. లారీ డ్రైవరు తప్పు తనది కాదని సర్ది చెప్తున్నాడు పోలీసుతో.

తనకు తప్పిన ప్రమాదం ఎంత ఘోరమైనదో తెలుసుకోలేని రవి మోకాలి చిప్పలు రక్తసిక్తమై లేచినిలబడలేక ఆయాసంతో వగరుస్తున్న ఎల్లయ్యకు వాటర్‌బాటిల్‌లోని నీళ్ళె ముందుగా వాడి మోకాలి చిప్పలు కడగాలని చూస్తున్నాడు రవి. ఎల్లయ్య కళ్ళల్లో కృతజ్ఞత, ప్రేమ నిండుకున్నాయి. సుజాత 'బాబు' అంటూ రవిని దగ్గరకు తీసుకు తుడిచింది బాబు వంటినున్న మట్టిని.

ఎల్లయ్య చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పాలంటే నోరు పెగలడములేదు. సుజాత కళ్ళలో పశ్చాత్తాపం ప్రస్ఫుటమవుతోంది. రవి చేస్తున్న పనిని చూసిన వారి హృదయాలు ఆర్ద్రత నిండిపొయ్యాయి. మానవత్వం కరడు గట్టిన సమాజంలో తనకు మార్గదర్శకుడైన కరుణామయుడు రవి రూపంలో కనబడ్డట్టుగా అనుభూతి పొందారు.

అనుక్షణం తమలాటి వారిని అసహ్యించుకునే సాటి మనుషులు తనను మెచ్చుకోలుగా చూస్తుంటే కొంత సిగ్గనిపించింది ఎల్లయ్యకు. అటు చావలేక ఇటు బ్రతలేక ఎండమావులైన వారి బ్రతుకులకు సేదతీర్చే చల్లని చూపు చాలు మనోధైర్యంతో బ్రతకడానికి. దుర్భర జీవితాలకు కరుణావీక్షణం అమృతోపమానం.

పోలీస్ విజిల్‌తో ఆగి ఉన్న వాహనాలన్నీ గేర్ మార్చుకున్నాయి. ఎల్లయ్య నలుగురి ఆసరాతో లేవప్రయత్నించాడు. అప్రయత్నంగా తనూ ఓ చెయ్యి అందించింది సుజాత. సుజాత కన్నుల్లో కృతజ్ఞత! ఎల్లయ్య కన్నుల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. చుట్టూ చూస్తున్న వాళ్ళు వాడి డబ్బాలో వేస్తున్న రూపాయలకు కాదు వాడి ఆనందం. వాడి ఆనందానికి కారణం తనగాలి తగిలితేనే మైల పడిపోతామన్నట్టుగా అసహ్యంతో దూరంగా పారిపోయే సాటి మనుషులు మెచ్చుకోలుగా తనభుజం తట్టి తనపై ఆ మాత్రం కరుణ చూపుతున్నందుకు. ఇన్నాళ్ళుగా మరచిపోయిన స్పర్శానుభూతికి స్పందన కలిగి ఎల్లయ్య కన్నులు చెమ్మగిల్లాయి.

★